# 11

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# బాప్తిస్మం దేనిలోనికి

పెంతెకొస్తు దినాన సువార్త పరిచయం చేయబడినప్పుడు మతశాఖలు లేని తొలి మీటింగులో పేతురు ఉపదేశాన్ని గూర్చి ఆలోచించాం. ఆ అంశముపై ఉన్న ఉపదేశమంతా అదే అయ్యున్నందున అలాగు చేయలేదు. అపొ. 2 కంటెను యింకా స్పష్టమైన లేఖన భాగాలు ఉన్నాయి. పరిశుద్ధాత్మ అపొస్తలులను సర్వ సత్యంలోనికి నడిపిస్తున్న తొలి పని అదే అయ్యున్నందున, ఆ తొలి మీటింగులో చేయబడిన ఉపదేశాన్ని గూర్చి ఆలోచించాం.

ఎక్కువగా తర్కింపబడిన బాప్తిస్మం అనే అంశంపై ఆది ఉపదేశమేమైయుందో మనం శ్రద్ధగా పరిశీలించాలి. ఈ విషయంపై విభజనకు ఏ హేతువు లేకుండునట్లు యథార్థ హృదయాలన్నీ చూడనవసరముంది. ఈ మీటింగులో – యేసును ప్రభువనియు క్రీస్తు అనియు రూఢిగా ఎరగడం, మారుమనస్సు పొందడం, మరియు బాప్తిస్మము పొందడమనే షరత్తుల మీద పేతురు పాపక్షమాపణను యిచ్చాడాయనే విషయాన్ని మనం చూడాలి. నశించిన పాపికి క్షమాపణ ప్రసాదించడానికి పరలోకం విధించిన షరత్తులను గూర్చిన చర్చను యిది తప్పక పరిష్కారం చేయాలి. ప్రత్యేకించి, ఆ ప్రశ్నను యిది పరిష్కరించాలి. ఎందుకంటె, యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపవలసినదిగా సర్వలోకానికి వెళ్లవలసిందిగా ఆజ్ఞాపింపబడిన వారు వీరే (అపొ. 1:8) మరియు పైనుండి శక్తిని ఆ పనికై పొందినవారు కూడా వీరే. తమ పనిలో వారు నడిపింపబడినట్టు దైవికమైన శక్తి పొందడానికి గాను వారు పట్టణంలో "నిలిచియుండ"వలసినదిగాను చెప్పబడ్డారు – వారి పని తప్పు లేనిదై సరియైనదై యుండునట్టు వారిలా ఆజ్ఞాపింపబడ్డారు (లూకా 24:46–49). ఈ ఉపదేశకులు ప్రభువు యొక్క ఆదేశాలకు లోబడినవారై ఉన్నట్టయితే, – వారిని నడిపించునట్టు పరిశుద్ధాత్మ వచ్చువరకు వారు యెరూషలేములో నిలిచియుండినట్టయితే, అప్పుడు వారు తమ పనిని ఆరంభించినట్టయితే (దానిలో ఏదియు సందేహింప పని లేదు) – అప్పుడు వారి పని సంపూర్ణంగా సరియైనది, అది తప్పు కాకుండా ఉండి తీరాలి.

ఏ పని చేయడానికి అతడు పంపబడ్డాడో, అదే పనిలో పేతురు పాపక్షమాపణను సూచించినట్టయితే, పాపక్షమాపణ దేనిని బట్టి పొందుతారో అతడు తప్పక ఆ షరత్తులనే యిచ్చియుంటాడు. అందువలన, యెరూషలేము మీటింగులో ఒప్పింపబడిన హృదయాలకు మారుమనస్సు బాప్తిస్మం అనేవి షరత్తులుగా పరిశుద్ధాత్మ యిచ్చినట్టయితే, దాని విషయంలో పరలోకం యొక్క చిత్తమును బోధయు అదే అయ్యుంటుంది. అందువలన మనం ఆ

పనిని గూర్చి ఆలోచించాం. పరిశుద్ధాత్మ యొక్క నేరైన నడిపింపు క్రింద, వారు క్షమింపబడునట్టుగా బాప్తిస్మం పొందుదని పేతురు జనులకు ఆజ్ఞాపించాడు. లోకం యొక్క పండితులు భాషకు వ్యాఖ్యాన కర్తలైయుండగా ఆ సత్యం అతడు మాట్లాడినంత నిశ్చయమైనదైయుంది. ప్రతి నిష్కపటమైన హృదయానికి ఈ విషయంలో హృదయాలను వేరు చేసేది తిరుగుబాటు తప్ప మరేదియు ఉండనేరదు.

ఇప్పుడు మొదటి మీటింగులో పేతురు ఏమి బోధించాడన్న విషయం తీర్పు చేయబడ డానికి నేను ఈ ప్రశ్నను అడగాలి: పేతురు యొక్క స్పష్టమైన ఈ బోధ, ఆ అంశం మీద ఆత్మ యొక్క ఉపదేశమంతటితో ఏకీభవిస్తుందా? ఈ ప్రశ్న అడిగింది, దానికి బదులు చెప్పడానికే. అతని ఉపదేశము ఏ విషయములోనైనా ఆత్మ యొక్క ఉపదేశంతో సంఘర్షణ పడియున్నట్టయితే, పాపక్షమాపణ విషయంలో పేతురు నమ్మకమైన ఉపదేశకుడు కాకుండేవాడే. గనుక, యెరూషలేములో అతని బోధ ఆత్మ యొక్క బోధ అంతటితో సమన్వయం కలిగినదైయుండాలి.

యెరూషలేములో ఆ మీటింగు జరుగకముందు, ఈ గొప్ప పనిని గూర్చి పేతురును తక్కిన అపొస్తలులును ప్రభువారి వద్దనుండి ఆదేశాలను పొందారు. యెరూషలేము మీటింగులో ఆ ఆదేశాన్ని పేతురు జరిగిస్తున్నాడు. వారు పొందిన ఆదేశాలేమి? మత్తయి రికార్డు ప్రకారం, అవి ఈ క్రింద యివ్వబడ్డాయి:

> పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:18-20).

మత్తయి దాఖలు చేసినట్టుగా వారికి యివ్వబడిన ఆదేశాలివి; ఒకవేళ పెంతెకొస్తు దినాన పేతురు వాటిని గ్రహించకపోయినట్టయితే, అతడు నమ్మకస్థుడు కాని ఉపదేశకుడై యుంటాడు. బాప్తిస్మానికి సంబంధించి ఈ ఆదేశాలకు అనుగుణంగా లేని దేనినైనా పేతురు ప్రకటించి ఉన్నట్టయితే, దైవప్రేరేపిత ఉపదేశకుడు కాడని మనం పేతురును నిరాకరించాలి.

మరోవైపు, పెంతెకొస్తు దినాన జరిగిన తొలి మీటింగులో, తన శ్రోతలకు పేతురు యేసును గూర్చి ఉపదేశించాడు. అందులో ఆయన జీవితము, ఆయన మరణము, ఆయన పునరుత్థానము, తండ్రి కుడి పార్శ్వమున ఆయన పొందిన పట్టాభిషేకం అనేవాటిని పేతురు ప్రకటించాడు. సిలువ వేయబడిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించినట్టు రూఢిగా తెలిసికోవలసిందిగా అతడు వారికి పిలుపునిచ్చాడు. యేసును గూర్చి యిదంతయు ఎరిగినవారు నిస్సందేహంగా, యేసు శిష్యులుగా, నేర్చుకునేవారుగా చేయబడ్డారు. ఏదియెలాగున్నా, దైవికమైన ఆదేశాలను బట్టి, అపొస్తలులు ఆ శిష్యులను దేని “లోనికో” బాప్తిస్మం యివ్వవలసినవారైయున్నారు. అదేమైయున్నా, దానిలోనికి మాత్రం ఆ శిష్యులు బాప్తిస్మానికి ముందు ప్రవేశింపలేదన్నది, విదితమైయుంది. లేకున్నట్టయితే,

సువార్త యొక్క పరిశుద్ధులైన ఉపదేశకులు లేక సువార్తికులు, వారిని "అందులోనికి" బాప్తిస్మం యిచ్చియుండేవారు కారు.

జాగ్రత్తగా ఆలోచించుడని నేను మరలా అడుగుతున్నా, ఎందుకంటే, ప్రతిదీ నెమ్మదిగాను, నమ్మకంగాను పరిశీలించడం మీద ఆధారపడియుంటుంది. ఇవి భూమిమీద మన ప్రభువు యొక్క శాశ్వతమైన ఆదేశాలైయున్నాయి. ఆ శిష్యులు బాప్తిస్మం పొందేది "దేనిలోనికైనా," బాప్తిస్మం లేకుండ వారు "దానిలోనికి" ప్రవేశించడం దుర్లభం. పేతురును తక్కినవారును శిష్యులకు బాప్తిస్మమిచ్చేది "దేనిలోనికి?" "తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామంలోనికి శిష్యులకు బాప్తిస్మమియ్యాలి." బాప్తిస్మానికి ముందు, ఈ ప్రసంగీకుల ద్వారా చేయబడిన శిష్యులు – తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామానికి వెలుపట ఉన్నారు. అయితే వారు బాప్తిస్మంతో అందులో ప్రవేశిస్తారు. కుటుంబం యొక్క "నామానికి" వెలుపటనున్నవాడు, దేవుని కుటుంబికుడు దేవుని బిడ్డయై ఉండగలడా? కుటుంబం యొక్క పేరు, తండ్రి పేరు ధరించుకొనకుండగనే ఒకడు తండ్రి ఆశీర్వాదములకు వారసుడు కాగలడా?

ఇద్దరు యౌవనులు వివాహమందు జతపరచబడ్డారనుకొందాం. ఆ యువకుని పేరు జోన్సు, మరియు ఆ యువతి పేరు స్మిత్ అని అనుకొందాం. ఈ యువతి ఆ యువకుని నెలల తరబడి ప్రేమిస్తుంది, అయినా యింకా వివాహం కాలేదే అనుకో. ఆమె యింకా స్మిత్ అనే కన్యయే. అయితే వివాహపు ఉత్సవంలో పలికిన కొద్ది పలుకులతో, ఆ యువకునితో వివాహం చేయబడినదైయుంది. అదే విధానంలో, అదే సమయంలో ఆమె, తండ్రియొక్కయు కుమారునియొక్కయు నామంలోనికి వెళ్లినట్టుగా, తదనంతరం ఆమె పేరు "జోన్సు" అయ్యుంటుంది. ఆమె "జోన్స్" నామంలోనికి ప్రవేశిస్తుంది, జోన్సు ఎస్టేటుకు వారసురాలైయుంటుంది. ఆలాగుననే, క్రీస్తుతో జతచేయబడునట్లు పాపులను నడిపించడానికి అపొస్తలులు లోకంలోనికి పంపబడ్డారు. "మృతులలోనుండి లేపబడిన క్రీస్తు అను వేరొకనితో వివాహానికి" నడిపింపబడడం యిందులో ఉంది (రోమా 7:4; KJV). దేవునికొరకు ఫలములు ఫలించడం వారి పనియైయుంది. వారు క్రీస్తుతో వివాహం చేయబడింది ఎప్పుడు? తండ్రి, కుమారుల నామంలోనికి ప్రవేశింపక ముందా లేక దానిలో ప్రవేశించినప్పుడా? వారు కుటుంబంలో, దేవుని కుటుంబంలో ఎప్పుడు ప్రవేశించారు: కుమారుని వివాహం చేసికొనక ముందా, లేక వివాహమందా? "… తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి బాప్తిస్మమిచ్చుచు …" అని మత్తయి 28:19 అంటుంది. దైవికమైన ఆదేశాన్ని బట్టి యేసు యొక్క శిష్యులుగా చేయబడినవారు దైవికమైన నామంలోనికి బాప్తిస్మం పొందడంవలన దేవుని కుటుంబంలో పిల్లలైయుంటారనే దాన్ని సందేహించగలవారెవరు?

పెంతెకొస్తు దినాన, ఈ ఆదేశాల క్రింద, నమ్మి, దుఃఖపూరితులై, పశ్చాత్తాపంతో ఉన్న క్రీస్తు యొక్క నూతన శిష్యులకు – పాపక్షమాపణ "నిమిత్తము" (*eis*) బాప్తిస్మం పొందుడని పేతురు తెలియజేశాడు. మన రక్షకుడు ఉపయోగించిన పదాలే "unto" లేక "into" అనేవి – అందులోనికి వారు బాప్తిస్మం పొందాలి.

పద ప్రయోగంలో ఉన్న ఒకే వ్యత్యాసం *eis* అనే పదం వెంట వచ్చే కర్మ. క్రీస్తుచే

యివ్వబడిన ఆదేశాల్లో, దేవుని గొప్ప నామం"లోనికి" అపొస్తలులు విశ్వాసులకు బాప్తిస్మ మియ్యాలి; పేతురు భాషలోనైతే, వారు పాపక్షమాపణ "నిమిత్తము" బాప్తిస్మం పొందవలసిన వారైయున్నారు. క్రీస్తుకు లోబరచుకున్న ఆత్మ – తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామం"లోనికి" సంపూర్ణ హృదయ తీర్మానంతో బాప్తిస్మం పొందినప్పుడు, పాపక్షమాపణ "నిమిత్తము" బాప్తిస్మం పొందాడు; దీన్ని సందేహించే వారెవరు? నిజంగా మరొక దాని"లోనికి" ప్రవేశింపకుండ, "నిమిత్తము" బాప్తిస్మం అతడు పొందలేదు. ఆ రెండును అన్యము కానటువంటి ఉద్దేశాలు కావు, కాని తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు – గొప్పదైన, విస్తారమైన, దైవికమైన బాంధవ్యంలో ఒకడు బాప్తిస్మంవలన ప్రవేశిస్తాడు; ఆ బాంధవ్యంలో ఉన్న ఆశీర్వాదములన్నీ అందులో చేర్చబడతాయి. అదే సమయంలో, పాపక్షమాపణ "నిమిత్తము" మరియు ఆ దైవికమైన బాంధవ్యంలో ఉన్న యితర ఆశీర్వాదములన్నిటి నిమిత్తము కాకుండ, ఎవడును తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి బాప్తిస్మము పొందనేరడు. గనుక పెంతెకొస్తు దినాన పేతురు – ప్రభువును చంపిన నేరంచేత దుఃఖంతో మునిగియున్న వారితో మాట్లాడుతూ, వారి బాధనుండి విముక్తి పొందగోరినవారితో, పాపక్షమాపణ "నిమిత్తము" (*eis*) బాప్తిస్మము పొందవలసిందిగా తెలిపాడు. దీనికొరకే వారు వాంఛించుతూ, నిట్టూర్పు విడుస్తూ, వెదకుతున్నారు. పేతురు వారికి ప్రత్యేకమైన జవాబిచ్చాడు. "తండ్రియొక్కయు కుమారునియొక్కయు నామములోనికి" బాప్తిస్మం పొందుడని అతడు వారికి చెప్పియున్నట్టయితే, ఈ ఆజ్ఞకు వారు చూపే వినయంతో కూడిన విధేయత పాపక్షమాపణ "నిమిత్తము" వారిని తెచ్చియుండేదే. దైవికమైన బాంధవ్యంలో లభ్యమయ్యే దీవెనలలో ఇలాటి పాపక్షమాపణ ఒకటి మాత్రమే.

ఎఫెసులో, "యోహాను బాప్తిస్మంలోనికి" బాప్తిస్మం పొందిన పన్నిద్దరిని పౌలు కనుగొన్నాడు (అపొ. 19:3). కాలక్రమంలో ఆ బాప్తిస్మం దైవికమైన విధిగా ఉండకుండ నిలిచిపోయింది. రాబోవు క్రీస్తునందు విశ్వాసముంచవలసిందిగా వారు బోధింపబడ్డారు. ఆయన వస్తాడనే నిరీక్షణతో వారు బాప్తిస్మం పొందారు. అయితే వాస్తవానికి ఆయన వచ్చేయున్నాడు, పౌలు ఎఫెసును దర్శించడానికి అనేక సంవత్సరాలకు ముందుగానే ఆయన చనిపోయాడు, మృతులలోనుండి లేపబడ్డాడు కూడా. యోహాను బాప్తిస్మం "పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మం" – నిశ్చయం చేసికొనడానికి గాను వారు "పాపక్షమాపణ నిమిత్తము" బాప్తిస్మం పొందారు. ఏదియెలాగున్నా, అయితే అది సిలువ వేయబడి మృతులలోనుండి లేపబడిన ప్రభువునందు ఉండవలసియుండగా వారి బాప్తిస్మము ప్రభువునందలి విశ్వాసంవలన ప్రేరేపింపబడింది. క్రీస్తు సువార్త యొక్క గొప్ప వాస్తవాలు వారు ఎరుగనివారై ఉన్నారు; ఆయన దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడినవాడై నిజమైన రక్షకుడైన సంగతిని వారు ఎరుగకున్నారు. ఆయన "ఇశ్రాయేలునకు మారుమనస్సును పాపక్షమాపణయు అనుగ్రహించువాడనే" విషయం వారికి తెలియనట్టుంది. గనుక, పౌలు ఈ గొప్ప వాస్తవాలను వారికి నేర్పించి, ప్రభువైన "యేసు నామములోనికి (*eis*) బాప్తిస్మం పొందవలసిందిగా" వారికి

ఆజ్ఞాపించాడు (అపొ. 19:5).

యెరూషలేములో పశ్చాత్తాపపడిన మూడువేల మంది విశ్వాసులకు పేతురు యిచ్చిన జవాబునకు విషయంలో వ్యత్యాసంగా పౌలు ఈ మనుష్యులకు ఆజ్ఞాపించాడా? (క్రీస్తునందు తప్ప) "మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను" (అపొ. 4:12). "పాపక్షమాపణ నిమిత్తము" (*eis*) బాప్తిస్మము పొందుడని పేతురు ఆ మూడువేల మందికి చెప్పాడు. మరి ఏ యితర నామంలోను పాపక్షమాపణగాని, రక్షణగాని లేనందున, మనం ఏ నామంలో రక్షణ పొందాలో ఆ నామమున బాప్తిస్మం పొందుడని పేతురు ఆజ్ఞాపించినట్టున్నాడు. అతని జవాబు ఆ నామంలోనికి ప్రవేశించడాన్ని గుప్తం చేసింది. రక్షణ ప్రభువైన యేసు నామం"లో" ఉంది, దానికి "వెలుపల లేదు" – మరి ఏ యితర నామం"లోను" రక్షణ లేదు. అందువలన, ఆ ప్రజలు రక్షింపబడునట్లు బాప్తిస్మం పొందారు. దానికొరకు వారు క్రీస్తు"లో" ఉంచబడవలసిన వారైయున్నారు.

యథార్థ హృదయాలు యిక్కడ వేరుకాలేవని చెప్పడానికి తిరిగి అనుమతి కొరకు వేడుకొంటున్నాను. ప్రభువైన యేసు ప్రార్థించిన ఐక్యతను కావాలని మనం కోరుకున్నట్టయితే, యిక్కడ విభజన ఉండనక్కరలేదు. "ప్రభువా, నేనేమి చేయవలెను?" అని విరిగి నలిగిన, విశ్వసించి పశ్చాత్తాపపడిన హృదయపు కేకకు ఆత్మ యొక్క సొంత మాటలనే నేను ఉపయోగించపోతాను (అపొ. 22:10):

> తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి [బాప్తిస్మము పొందుము] (మత్తయి 28:19).
>
> పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి (అపొ. 2:38).
>
> ప్రభువైన యేసు నామమున బాప్తిస్మము [పొందుడి] (అపొ. 19:5).
>
> లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి, బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుము (అపొ. 22:16).

వివరణ లేకుండ నేను ఈ మాటలను అతని ఎదుట ఉంచి, జవాబును అతని హృదయమే గ్రహించునట్లు, ఆత్మ యొక్క తేటైన ఉపదేశాలను అతడు గ్రహిస్తాడని రిస్కు తీసికొంటూ, వదిలివేయ నిష్టపడుతున్నాను.

"లోనికి" మరియు "నిమిత్తము" అనే మాటలకు వివరణ లేకుండ నీ మతశాఖ బాధపడుతుందని నీవు భయపడుతున్నావా? నీ మతశాఖల తత్వాన్ని వదులుకొనడానికి నీవు యిష్టపడుతున్నావా? దేవుని గ్రంథంలోని మాటలే స్వయంగా కోట్ చేయబడుతూ, వెంబడిస్తున్నట్టయితే, అది తప్పించబడుతుంది గదా? నీవు కేవలం క్రైస్తవుడవు మాత్రమే అయ్యుండి – క్రొత్త నిబంధన బయలుపరచబడినప్పటి క్రైస్తవులవలె – కేవలం

క్రైస్తవుడుగను దానికి హెచ్చు తగ్గులు లేకుండడంతో నీవు సంతుష్టి చెందుతావా? ఆ గలిలయ మనుష్యుని యొక్క సరళమైన వినయంతో కూడిన శిష్యుడవైయుండడం చాలదా? క్రొత్త నిబంధన బయలుపరచబడిన కాలంలో, మతశాఖలకు చెందిన క్రైస్తవులు లేనందున, అలాటివారు యిప్పుడు ఉండడానికి బైబిలు కారణాన్ని నీవు ఆలోచింపగలవా?

తనయందు విశ్వాసముంచినవారందరు ఏకమైయుండాలనే మన రక్షకుని యొక్క ప్రార్థనను మతశాఖల విధానం శాశ్వతంగా అడ్డుకుంటుంది. తండ్రియు తానును ఏకమైయున్నట్టే తనయందు విశ్వాసముంచేవారందరు ఏకమైయుండాలని ఆయన ప్రార్థనయై ఉంది (యోహాను 17:11). మనమధ్య విభజనలు ఉండకూడదనియు, ఏకభావము ఏక తాత్పర్యంతో మనమందరం సన్నద్ధులమైయుండాలనియు ప్రభువు యొక్క వాంఛయై ఉంది (1 కొరింథీ. 1:10). ఈలాటి విభజనలు ఉన్నంత కాలం ఆయన చిత్తానికిని ఎన్నడు లోబడరు. క్రీస్తు ప్రభువు నిమిత్తం కేవలం క్రైస్తవుడుగా ఎందుకు ఉండకూడదు?